# కారింగుల దేవానంద్ గౌడ్‌ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- గుండె సమస్య తో ఇటీవల అపోలో ఆసుపత్రిలో దేవానంద్ గౌడ్‌కు బైపాస్ సర్జరీ
- స్వయంగా శంషాబాద్ లోని రాయల్ విల్లా కాలనీలో దేవానంద్ గౌడ్ నివాసానికి వచ్చి పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి
- దేవానంద్ గౌడ్ త్వరగా కోలుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్ష
- మంత్రి కోమటిరెడ్డిని ఘనంగా సంబంధించిన యువ నేత కార్‌ంగుల ధీరజ్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 27 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని రాయల్ విల్లా కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఊటుపల్లి మాజీ ఉపసర్పంచ్ కారింగుల దేవానంద్ గౌడ్ అలియాస్ నందు గౌడ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. శంషాబాద్ సర్కిల్ పరిధి లోని రాయల్ విల్లా కాలనీలో దేవానంద్ గౌడ్ నివాసానికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి



వెంకటరెడ్డి... ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. శంషాబాద్ మండలంలోని ఊటుపల్లి మాజీ ఉపసర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడైన కారింగుల దేవానంద్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ఈ మేరకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని అపోలో ఆసుపత్రిలో వైద్యులు ఆయనకు బైపాస్ సర్జరీ నిర్వహించారు. ఆస్పత్రి లో చికిత్స పొందుతూ కోరుకున్న దేవానంద్ గౌడ్ ను వైద్యులు డిశ్చార్జ్ చేయడంతో ఆయన శంషాబాద్ రాయల్ విల్లా కాలనీ లోని తన నివాసానికి చేరుకున్నారు. అయితే దేవానంద్ గౌడ్ కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో మంచి పరిచయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం నాడు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంషాబాద్ రాయల్ విల్లా కాలనీలోని దేవానంద్ గౌడ్ నివాసానికి వచ్చి పరామర్శించారు. దేవానంద్ గౌడ్



త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.... ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

### మంత్రి కోమటిరెడ్డిని ఘనంగా సన్మానించిన యువ నేత కారింగుల ధీరజ్ గౌడ్

అనారోగ్యానికి గురైన దేవానంద్ గౌడ్ ను పరామర్శించేందుకు వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తెలుగుదేశం యువ నేత, దేవానంద్ గౌడ్ కుమారుడు కార్ రింగుల ధీరజ్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తన తండ్రిని పరామర్శించినందుకు మంత్రి కోమటిరెడ్డికి ధీరజ్ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత కొలను మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్‌గా దాసరి శ్యామ్ సుందర్ నియామకం



**న్యూఢిల్లీ, 27 మే (నగర నిజం) :** సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్‌గా దాసరి శ్యామ్ సుందర్ నియమితులయ్యారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సదస్సులో జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజ్ పాల్ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జాతీయ కోఆర్డినేటర్ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు పాల్గొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా తరఫున దాసరి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు. తనను జిల్లా చైర్మన్‌గా నియమించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆడమ్ సంతోష్, డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, డీసీసీ కోశాధికారి నాగులూరి సాయి బాబాలకు దాసరి శ్యామ్ సుందర్ కృతజ్ఞతలు తెలిపారు. సికింద్రాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేసి, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ఎస్సీ విభాగం కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### ఎబివిపి బషీర్బాగ్ నగర కార్యదర్శి దండగుల సురేందర్



**హైద్రాబాద్ మే 27 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బషీర్బాగ్ నగర కార్యదర్శి దండగుల సురేందర్ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాల లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల అమలును కచ్చితంగా చేపట్టాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేసి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**జగిత్యాల్ మే 27 (నగర నిజం)** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని కేసుల దర్యాప్తు, స్టేషన్ రికార్డులు, బీట్ వ్యవస్థ, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలను సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఎస్ఐ ఉమాసాగర్ పాల్గొన్నారు.

## మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విజయవంతమైన హిప్ జాయింట్ చికిత్స

- స్టెరాయిడ్స్ దుష్ప్రభావంతో దెబ్బతిన్న రోగికి తిరిగి నడిచే అవకాశం కల్పించిన వైద్యులు

**మేడ్చల్, మే 27 (నగరనిజం):** కోవిడ్ సమయంలో అధికంగా స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల తుంటి భాగంలోని హిప్ జాయింట్లు దెబ్బతిన్న ఓ రోగికి మేడ్చల్ పట్టణంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి తిరిగి నడిచే స్థితికి తీసుకువచ్చారు. హైదరాబాద్‌కు చెందిన 44 ఏళ్ల ఉమేష్ సింగ్ గత కొన్ని సంవత్సరాలుగా నడవడం, కూర్చోవడం, సాధారణ పనులు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన నడుం మరియు తుంటి భాగ నొప్పులతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు మేడ్చల్‌లోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. రోగిని పరిశీలించిన ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ నిపుణుడు డా. యు. కార్తిక్ పలు వైద్య పరీక్షలు, స్కానింగ్‌లు నిర్వహించారు. పరీక్షల్లో రెండు హిప్ జాయింట్లలో అవాస్కులర్ నెక్రోసిస్ సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయింది. రక్త ప్రసరణ తగ్గిపోవడంతో ఎముక దెబ్బతినే ఈ సమస్య కారణంగా రోగి తీవ్ర నొప్పులతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో పూర్తిగా దెబ్బతిన్న ఎడమ హిప్ జాయింట్‌ను తొలగించి ప్రత్యేక ఇంప్లాంట్ అమర్చుతూ టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను అత్యాధునిక పద్ధతిలో విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ఐసీయూ పర్యవేక్షణ, నొప్పి నియంత్రణ చికిత్స, ఫిజియోథెరపీ, ప్రత్యేక పోషకాహార సంరక్షణ అందించడంతో రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. ప్రస్తుతం ఆయన తిరిగి నడిచే స్థితికి చేరుకుని సాధారణ జీవితం కొనసాగిస్తున్నారని వైద్యులు



వెల్లడించారు. ఈ సందర్భంగా డా. యు. కార్తిక్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో అధిక మోతాదులో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్లే ఈ సమస్య ఏర్పడిన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్టెరాయిడ్స్‌ను వైద్యుల సూచనల మేరకే పరిమిత మోతాదులో వినియోగించాలని ప్రజలకు సూచించారు. తుంటి, నడుం నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ఇంతటి ఆధునిక జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలు ఇప్పుడు మేడ్చల్ పట్టణంలోనే అందుబాటులో ఉండడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని హాస్పిటల్ వర్గాలు పేర్కొన్నాయి. తనకు తిరిగి సాధారణ జీవితం అందించిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులకు రోగి ఉమేష్ సింగ్ మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్నేళ్లుగా నడుం నొప్పితో ఉపాధి కోల్పోయిన పరిస్థితి నుంచి బయటపడుతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## మాల్ గ్రామంలో నేల ఆరోగ్య నిర్వహణపై రైతులకు అవగాహన




**రంగారెడ్డి, 27 మే (నగర నిజం) :** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామ పంచాయతీలో నేల ఆరోగ్య నిర్వహణ, సమతుల్య ఎరువుల వాడకంపై మేర గావ్ మేరా గౌరవ్ కార్యక్రమం కింద విస్తృత అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు. వీరిలో 40 మంది మహిళలు, 10 మంది పురుష రైతులు ఉన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ మట్టి పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. యూరియా, డీఏపీ ఎరువుల అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పంట ఉత్పాదకత తగ్గడం, పెట్టుబడి ఖర్చులు పెరగడం జరుగుతుందని రైతులను హెచ్చరించారు. విత్తన శుద్ధి చేయడం, నేలకు అనుకూలమైన జీవ ఎరువులను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. సుస్థిర వ్యవసాయం కోసం సమీకృత పోషక నిర్వహణలో భాగంగా సేంద్రీయ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులను వినియోగించాలని నిపుణులు రైతులకు సలహా ఇచ్చారు.

## పాలమాకుల్ లో మిస్టరీగా మారిన మహిళ అదృశ్యం

- మే 23న కిరాణా షాప్ కు వెళ్లి అదృష్టమైన గూడెపు మౌనిక (29)
- శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త గూడెపు సురేష్
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**రాజేంద్రనగర్, మే 27 (నగరనిజం ప్రతినిధి)** కిరాణా దుకాణానికి వెళు _న్నానని ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ వివాహిత కనిపించకుండా అదృశ్యం అయ్యింది. దీంతో కట్టుకున్న భార్య ఆచూకీ లభించకపోవడంతో భర్త సురేష్ శంషాబాద్ పోలీసులకు చేశారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు వరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్



ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం..... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాలమాకుల్ గ్రామానికి చెందిన గూడెపు మౌనిక అలియాస్ లక్ష్మి (29) మే 23 వ తేదీన కిరాణా దుకాణానికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి బయటకు వెళ్ళింది. కానీ ఆ తర్వాత ఇంటికి చేరుకోలేదు. ఈ నేపథ్యంలో భార్య మౌనిక ఆచూకీ కోసం బంధువుల ఇళ్లల్లో ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో బుధవారం నాడు ఆమె భర్త సురేష్ శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గతంలో కూడా




ఓసారి మౌనిక ఇలాగే ఇంటి నుండి బయటకు వెళ్లి తర్వాత వచ్చిందని సురేష్ పోలీసులకు వివరించాడు. ఈ నేపథ్యంలో భర్త సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన సమయంలో మౌనిక బ్లూ కలర్ పంజాబీ డ్రెస్ ధరించి ఉన్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మౌనిక గూర్చి ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే శంషాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.

## ఈసీకి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అధికారాలను సమర్థించిన సుప్రీం కోర్ట్

**న్యూ డిల్లి మే 27 :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్?ఐఆర్?) చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీ) ఉన్న అధికారాలను సుప్రీంకోర్టు సమర్థించింది. సాధారణ ఓటర్ల జాబితా సవరణ కంటే ఎస్?ఐఆర్? భిన్నంగా ఉన్నంత మాత్రాన దీనిని కొట్టివేయలేమని, ఇది పూర్తిగా రాజ్యాంగబద్ధమైనది, చట్టబద్ధమైనదని కోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు నిర్వహించాలనే రాజ్యాంగ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని బుధవారం అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. 'మొదట్లో ఎక్కువ మందిని ఓటరు జాబితా నుంచి తొలగించేదిగా ఎస్?ఐఆర్? కనిపిస్తుంది. కానీ తగిన రక్ష చర్యల ద్వారా దీనిని సరిగ్గా రాజ్యాంగబద్ధంగా నిర్వహించవచ్చు. మొత్తానికి ఎస్?ఐఆర్? నిర్వహించడం ద్వారా ఈసీ తన పరిధి దాటి



వ్యవహరించలేదు' అని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అంతేకాదు ఈ ఎస్?ఐఆర్ ప్రక్రియ కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమే చేపట్టిన చర్య అని నిర్ధరించలేదమని స్పష్టం చేసింది. 'ఎస్?ఐఆర్ అనేది స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు నిర్వహించాలనే రాజ్యాంగ ఆశయాన్ని పటిష్టం చేస్తుందని మేము భావిస్తున్నాం' అని బెంచ్ పేర్కొంది. రాజ్యాంగ నిబంధనలు, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు అనేవి ఓటర్ల జాబితాల సమగ్రత, కచ్చితత్వం, విశ్వసనీయతపై ఆధారపడి ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం పోలింగ్ నిర్వహణ ప్రక్రియపైనే స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు ఆధారపడి ఉండవని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. బిహార్?లో చేపట్టిన ఎస్?ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. ఈసీకి ఆ అధికారం ఉందా? ఎన్నికల సంఘం మొదటి విడతలో భాగంగా బిహార్?లో ఎస్?ఐఆర్

# పంట వ్యర్థాలు కాల్చొద్దు.. నేలసారానికి, పర్యావరణానికి ముప్పు

● రైతులకు మేడ్చల్ ఏడీఏ ఎన్. వెంకట్రాంరెడ్డి సూచన



**మేడ్చల్, మే 27 (నగర నిజం):** పంట వ్యర్థాలు లేదా వరి గడ్డిని కాల్చడం వల్ల నేల సారం తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా వాయు కాలుష్యం పెరిగి ప్రజలకు శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ) ఎన్. వెంకట్రాంరెడ్డి రైతులను హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పొలాల్లో పంట అవశేషాలను దహనం చేయడం వల్ల కలిగే పర్యావరణ, వ్యవసాయ నష్టాలను వివరించారు.

### నేల సారంపై తీవ్ర ప్రభావం

వరి గడ్డిని కాల్చడం వల్ల నేలలోని ముఖ్యమైన పోషకాలు అయిన నత్రజని, భాస్వరం, పొటాషియం తగ్గిపోతాయని ఆయన తెలిపారు. మంటల ప్రభావంతో రైతులకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, బ్యాక్టీరియా నశించి భూమి సహజ సారవంతత కోల్పోతుందన్నారు.

### పెరుగుతున్న వాయు కాలుష్యం

పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కార్బన్ మోనాక్సైడ్, మీథేన్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి విషవాయువులు విడుదలై గాలి నాణ్యత తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పొగ ఏర్పడి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.రైతులు ఈ నష్టాలను గుర్తించి పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం, కంపోస్ట్ తయారీ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## హయత్‌నగర్‌లో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు లారీలు ఢీకొని డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కొని తీవ్ర గాయాలు



**ఎల్బీనగర్, మే 27 (నగర నిజం):**హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. సీఐ నాగరాజ్ గౌడ్ వివరాల ప్రకారం, కిరాణా సరుకులతో నిండిన =జీ 10 ╪ూ 8723 నంబరు గల లారీ మేడ్చల్ నుండి ఆటో నగర్ వైపు వెళు ్తండగా ఉదయం సుమారు 4 గంటల సమయంలో కెప్టెన్ కుక్ సమీపానికి చేరుకుంది. ఈ క్రమంలో లారీ టైరు అకస్మాత్తుగా పగిలిపోవడంతో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో లారీ రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుండి వస్తున్న TG07 W 2459 నంబరు గల టిప్పర్ లారీ అదుపుతప్పి ముందున్న లారీని వెనుక భాగంలో బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్ అనే డ్రైవర్ తీవ్రంగా గాయపడి లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజ్ గౌడ్ తెలిపారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

● జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సాధ్వి

### నిరంజన్ జ్యోతిను కలిసిన ఎంపీ ఆర్.కృష్ణయ్య



**న్యూఢిల్లి మే 27:**కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి.కేంద్రం బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి రెండు లక్షల కోట్లకు పెంచాలి.ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ మాదిరిగా హాస్టళ్ళు – గురుకుల పాఠశాలల పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు చెయ్యాల ని రాజ్యాంగ బద్ధమైన సంస్థగా సిఫార్స్ చెయ్యాలి.కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాజ్యాంగ బద్దమైన సంస్థగా జాతీయ బి.సి కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పలువురు బి సి సంఘం నేతలతో కలిసి జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సాధ్వి నిరంజన్ జ్యోతిను ఢిల్లీలో లో కలిసి చర్చలు జరిపారు. స్వాతంత్ర వచ్చి 77 సంవత్సరాలు గడిచిన 56% జనాభా గల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఈ కులాల అభివృద్ధి జరగడం లేదు అన్నీ సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లు యున్నవి. కానీ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం వలన న్యాయం జరుగుతుంది అని తెలిపారు.. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్ స్కీము మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు. ప్రత్యేక హాస్టళ్ళు – విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని తెలిపారు. విద్యా సంబంధమైన రాయితీలు స్కాలర్ షిప్‌లు – ఫీజులు, హాస్టళ్ళు లేకపోతే ఆర్థికంగా అత్యంత వెనుక బడిన కులాలు ఎలా చదువుకుంటారని సాధ్వి నిరంజన్ జ్యోతికి తెలిపారు.ఐ.ఐ.టి – ఐ.ఐ.యం – నీట్ లాంటి ముఖ్యమైన కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఈ కోర్సుల ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నవి. ఒక లక్షా 30 వేల నుండి ఒక లక్షా 70 వేల వరకు ఫీజులు ఉన్నవి. పైగా బీసీలకు క్రిమిలేయర్ ఆర్థిక పరిమితి విధించారు అత్యంత వెనకబడిన కులాల వారు సీట్లు పొందినప్పటికీ ఫీజు కట్టే సోమత లేక చదువు మానుకుంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలు. విద్యా రంగంకు అత్యంత ప్రాదాన్యత ఇచ్చి ఉచిత విద్యా 3వ తరగతి నుండి పి.జి వరకు ఇస్తున్నారు. ముఖ్యంగా 6వేల హాస్టళ్ళు, 1500 గురుకుల పాఠశాలలో 24 లక్షల మందికి ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారు. అలాగే 30 లక్షల మందికి కాలేజీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేస్తున్నారు.విద్యకు అత్యంత ప్రాదాన్యత ఇస్తున్నారు. విద్య వలన జ్ఞాన సమాజం ఏర్పడుతుంది. సమాజంలో ప్రతి పౌరుడు సభ్యతతో – సంస్కారవంతంగా జీవిస్తారు. దీని మూలంగా సమాజంలో శాంతియుతంగా ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తారు. ఆరోగ్య స్పృహ ఎక్కువగా వస్తుంది. దీని మూలంగా ప్రభుత్వం వైద్య, ఆరోగ్యం పై పెట్టె బడ్జెట్ ఖర్చు తగ్గుతుంది. అలాగే శాంతిభద్రతలు కూడా చక్కగా ఉండడంతో పోలీసు శాఖపై పెట్టే ఖర్చు కూడా తగ్గుతుంది. ఇలా ఒకదాని పై ఒకటి ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి.విద్య ద్వారానే మనుషులలో నైతిక, సామాజిక, మానవ విలువలు పెరుగుతాయి. అప్పుడే సమాజం సజావుగా కొనసాగుతుంది. సమాజంలో కనిపిస్తున్న అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు విద్య ద్వారానే నిర్మించగలశీ. సమాజంలో ఉన్న దోపిడీ, పీడన, వివక్ష, అసమానతలు, అణచివేతలకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుందని, అజ్ఞానం అమాయకత్వం, విద్య ద్వారానే నిర్మించగలశీ. భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుంది. రాకెట్ స్పీడ్ తో వెలుగుతున్న ఆధునిక విజ్ఞాన ప్రపంచంలో విద్య ద్వారానే భారత్ పోటీని ఇవ్వగలుగుతుంది. భవిష్యత్తులో మానవ మనుగడకు ఎదురవుతున్న సవాళ్లను, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ విద్య ద్వారానే జాతిని జాగృతం చేయగలుగుతాం. ఒక వ్యక్తి నిర్మాణం – కుటుంభ నిర్మాణం – సమాజ నిర్మాణం విద్యా ద్వారానే జరుగుతుంది.విద్య ఒక్కటే మానవ వికాసానికి మార్గం. విద్య ద్వారానే బడుగు వర్గాలకు సాంఘీక సమానత్వం – సామాజిక న్యాయం దక్కుతుంది. ప్రపంచంలో నేడు అగ్రదేశాలుగా చలామణి అవుతున్న అమెరికా, ఇంగ్లాండ్, చైనా, జపాన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ 100% విద్య వలననే అగ్రదేశాలుగా గుర్తించబడ్డాయి. విద్యా ద్వారానే భారతదేశంలోనే శక్తి వంతమైన దేశంగా రూపొందుతుంది.పరిశ్రమలు రావడం, యాంత్రీకరణ చెందడం మూలంగా కులవృత్తులు – చేతివృత్తులు దెబ్బతిన్నాయి. దీనితో ఈ కుల వృత్తుల వారు వృత్తులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారు. వీరికి ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రతి కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే రాజీవ్ ఫెలో షిప్ పథకం కింద అర్హులైన ౖాష్ట్ర.ణ స్కాలర్స్ అందరికీ స్టై ఫండు మంజూరు చేయాలని, గురుకులపాఠశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని సాధ్వి నిరంజన్ జ్యోతిను కోరారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అమలు చేసే బీసీ పథకాలకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు. కేంద్రానికి సిఫార్సు చేస్తామని హామీ :బీసీల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ సాధ్వి నిరంజన్ జ్యోతి హామీ ఇచ్చారు . తెలుగు రాష్టాలు అమలు చేస్తున్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు, హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు దేశమంతా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని సాధ్వి నిరంజన్ జ్యోతి హామీ ఇచ్చారు.

## న్యూ మారుతి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేను కలిసిన కాలనీ ప్రతినిధులు

● డ్రైనేజీ సమస్యలపై వెంటనే చర్యలు

### తీసుకోవాలని వినతి



**ఎల్బీనగర్, మే 27 (నగర నిజం):** న్యూ మారుతి నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రతినిధులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్ నెంబర్లు 3, 4, 5, 6, 9 మరియు 12వ ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పలుచోట్ల అధిక సామర్థ్యం గల డ్రైనేజీ పైప్‌లైన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు కాలనీ ప్రతినిధులు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు నిరంకి రవి, సెక్రటరీ తాళ్లపల్లి ప్రభాకర్, ట్రెజరర్ శ్రీనివాస్ కృష్ణ, ఉపాధ్యక్షులు రవి కేశవ, కార్యనిర్వాహక కార్యదర్శి శంకర్, అడ్వైజర్ సత్తయ్య, కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

● సబితా ఇంద్రారెడ్డి

● ఎస్ఐఆర్, సభ్యత్వ నమోదు పై గులాబీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

● శంషాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నేతలతో సబితా ఇంద్రారెడ్డి సమీక్షా సమావేశం

● రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో తట్టెడు మట్టి ఎత్తలేదని సబితా ఇంద్రారెడ్డి ధ్వజం

● గులాబీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, మే 27 (నగరనిజం ప్రతినిధి):** రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ లో బోగస్ ఓటర్లను తొలగించడంపై పార్టీ నేతలు దృష్టి సారించాలని ఆమె సూచించారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం లో గులాబీ దళపతి కేసీఆర్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా... పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి... ఎస్ఐఆర్ లో బోగస్ ఓటర్లను తొలగించడానికి కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అదేవిధంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను బాధ్యతాయుతంగా చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సబితా ఇంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### రాజేంద్రనగర్ లో తట్టెడు మట్టి ఎత్తలేదు : సబితా ఇంద్రారెడ్డి మండిపాటు


రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణలో అభివృద్ధి అడుగంటిపోయిందని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. గడిచిన రెండేళ్లలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కనీసం తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లలో ఏ ఒక్కరోజు కూడా ప్రజలు నీళ్ల కోసం కష్టాలు పడలేదని, అయితే రాజేంద్రనగర్ నియోజకవర్గం లో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మంచినీటి కొరత లేదని ప్రభుత్వం చెబుతుండడం విడ్డూరంగా ఉందని ఆమె విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మంచినీటి సమస్య లేదు అంటూనే ట్యాంకర్లు అందుబాటులో ఉంచామని మంత్రి చెబుతుండడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శమని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు.

### సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తాం: శ్రీధర్ రెడ్డి

కేసీఆర్ ఆదేశాల ప్రకారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లో సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తామని ఆ పార్టీ రాజేంద్రనగర్ జీవితంలో ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బోగస్ ఓట్లను ఎరివేయడంతో పాటు కొత్తగా ఓటర్లను చేర్పించడంపై పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసినట్లు చెప్పారు. అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని శ్రీధర్ రెడ్డి ప్రకటించారు ఈ కార్యక్రమంలో పార్టీ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ 118 డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి, కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్, పార్టీ కన్వీనర్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి, శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ, ప్రధాన కార్యదర్శి చిన్న గండు రాజేందర్, పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, శివరాంపల్లి కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, మల్కారం సహకార బ్యాంకు మాజీ చైర్మన్ బూరుకుంట సతీష్, పార్టీ నేతలు బైరమోని మల్లేష్ ముదిరాజ్, పాలమాకుల్ అశోక్, గుంటి చరణ్, వెంకట్ రెడ్డి, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, మురళి గౌడ్ తో పాటు రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ డివిజన్ల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద కుటుంబానికి భరోసా

● రూ.2 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



ఎల్బీనగర్, మే 27 (నగర నిజం): నాగోల్ డివిజన్ జైపూరి కాలనీకి చెందిన రుక్మిభాయ్ వెన్నుపూస సంబంధిత అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బాధితురాలి వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరుకాగా, బాధిత కుటుంబ సభ్యుడు రోహిత్‌కు ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. "ప్రజా సేవే నా లక్ష్యం. గత 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది నిరుపేదలకు సహాయం చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ ఆర్థిక పరిస్థితిని గుర్తించి తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చొరవ వల్లే మెరుగైన వైద్యం అందే అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు

- **మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం**

**బెంగుళూర్ మే 27:**కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో కర్ణాటక సీఎం సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమైన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. సీఎం సిద్దరామయ్య గురువారం రాజీనామా చేస్తారని విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సిద్దరామయ్య గురువారం గవర్నర్‌ను సమయం కోరడం, నాయకత్వ మార్పుపై అప్పుడే మాట్లాడతానని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం.

### శివకుమార్?తో ఆల్పాహార సమావేశం

మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో నాయకత్వ మార్పుపై అసలు చర్చే జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టంగా చెప్పినప్పటికీ మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య గురువారం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం





సిద్ధరామయ్య తన రాజీనామాను గవర్నర్ గెహ్లోత్‌కు సమర్పించే అవకాశం ఉంది. సిద్ధరామయ్య తన అధికారిక నివాసం 'కావేరి'లో గురువారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బెంగళూరులోని విధాన సౌధలో ఆయనకు సీఎం నివాళులు అర్పించారు. తర్వాత సీఎం మార్పునకు సంబంధించి అడిగిన ప్రశ్నలపై గురువారమే మాట్లాడతానని సిద్ధరామయ్యచెప్పారు

### విడివిడిగా కలిసిన నేతలు

దిల్లీలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, శివకుమార్‌లతో విడివిడిగా సమావేశయ్యారు. వారితో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకోవాలని సిద్ధరామయ్యను అధిష్టానం కోరినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు రాజ్యసభ స్థానం, కేంద్ర స్థాయిలో కీలక పాత్ర ఇవ్వజూపినట్లు వచ్చాయి. అయితే రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక శాసనమండలి ఎన్నికల గురించే చర్చించినట్లు సమావేశం తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. నాయకత్వ మార్పు గురించి కాదని చెప్పారు.

### చెరోసగం రోజులు పాలిద్దాం!

గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నప్పటి నుంచి నాయకత్వ మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. గత 18 నెలలుగా డీకే శివకుమార్ అనుచరులు ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. ఇదేసమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ కాంగ్రెస్ నేత జి. పరమేశ్వరకు సీఎంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ కర్ణాటక వ్యవహారాల బాధ్యుడు రణదీప్ సూర్జేవాలా బెంగళూరులో కాంగ్రెస్ నాయకులతో సమావేశమై నాయకత్వ మార్పుపై స్పష్టత ఇచ్చే అవకాశముందని సమాచారం.

# జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి



**హైదరాబాద్, 27 మే (నగర నిజం) :** రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలి స్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని అసోసియేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రతినిధులు రవాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతి పత్రం అందజేశారు. నివాసంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల జర్నలిస్టులకు మాత్రమే ఉచిత బస్ పాస్ సౌకర్యం అమలులో ఉందని, ఇదే విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్టులకు విస్తరించాలని కోరారు.ఇతర జిల్లాలకు వెళ్లే జర్నలిస్టులకు ప్రస్తుతం అమలులో ఉన్న మూడో వంతు రాయితీ విధానాన్ని రద్దు చేసి, పూర్తి ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే జంట నగరాల్లో పని నిర్వహించే జర్నలిస్టులకు మెట్రో రైలు ఉచిత పాసులు కూడా జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ సీనియర్ జర్నలిస్టు మహ్మద్ ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక జీవో తీసుకురావాలి**
- **సీనియర్ జర్నలిస్టు ఎర్రమన్న బాలరాజు**




**మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం మే 27** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న అక్రమాలు, విధుల్లో నిర్లక్ష్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్టు ఎర్రమన్న బాలరాజు కోరారు.ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల్లో రోజురోజుకు అక్రమాలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా అక్రమాలకు పాల్పడటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు, సిబ్బందిపై ప్రభుత్వం రాజీ లేని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక జీవో తీసుకువచ్చి, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులను శాశ్వతంగా విధుల నుంచి తొలగించేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆయన విజ్ఞప్తి చేశారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఎర్రమన్న బాలరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే అక్రమాలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.

# పెద్ద షాపూర్ భూముల కుంభకోణంపై సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి

- **సబితా ఇంద్రారెడ్డి**
- **ప్రభుత్వ భూములకు క్లియరెన్స్ ఇచ్చిన ఎమ్మార్వోను సస్పెండ్ చేయాలని సబిత డిమాండ్**

**రాజేంద్రనగర్, మే 27 (నగరనిజం ప్రజలు):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ లో 1000 కోట్ల ప్రభుత్వ భూముల కుంభకోణం వ్యవహారంలో హరీష్ రావు చేసిన ఆరోపణలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. న్యాయస్థానం పరిధిలో ఉన్న వివాదాస్పద ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు దారా దత్తం చేసిన శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ను తక్షణమే ఉద్యోగం నుండి తొలగించాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశానికి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి.... రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్రస్థాయి లో నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ (పెద్ద షాపూర్), గండిపేట తో పాటు రంగారెడ్డి జిల్లా లోని కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కొల్లగొడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు.



శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్ద కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూముల వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉండగా స్థానిక ఎమ్మార్వో రవీందర్ దత్ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములకు క్లియరెన్స్ ఏ విధంగా ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. పెద్ద షాపూర్ భూములు ప్రభుత్వానికి చెందినవే అని ఒకవైపు రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి చెబుతుంటే ఆ భూములు ప్రైవేటు వ్యక్తులకు చెందినవని శంషాబాద్ ఎమ్మార్వో ఏ విధంగా క్లియరెన్స్ ఇచ్చారని సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు.

1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూముల గోల్ మాల్ వ్యవహారంపై మాజీమంత్రి హరీష్ రావు చేసిన ఆరోపణలకు ప్రభుత్వం జిల్లా కలెక్టర్ చేత వివరణ ఇప్పించడం విడ్డూరంగా ఉందని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెద్ద షాపూర్ భూముల కుంభకోణం వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. హనుమాన్ నగర్ లో పేదల గుడిసెలను కూల్చివేసి ప్రభుత్వ భూములను లాక్కుంటున్న ప్రభుత్వం ప్రభుత్వ భూముల రక్షణ పై చిత్తశుద్ధి ఉంటే పెద్ద షాపూర్ వద్ద ఉన్న ప్రభుత్వ భూములను తీసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి సవాల్ విసిరారు. రంగారెడ్డి జిల్లాలోని కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేసేందుకు సిద్ధమైన శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ను తక్షణమే ఉద్యోగం నుండి తొలగించాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.


# మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**మర్ పల్లి, 27 మే (నగర నిజం) :**మర్పల్లి మండల పరిధిలోని కూడుగుంట గ్రామానికి చెందిన రాచప్ప ఆకస్మిక మరణం చెందడంతో బీఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షుడు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని కూడుగుంట గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, నాయకులు మనోహర్, కిషోర్, ప్రభు, గొల్ల అంజయ్య, పాండు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి అందించారు.

# జవహర్‌లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం : కాంగ్రెస్ నేతలు

**మల్లాపూర్ మే 27 (నగర నిజం)** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 62వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య మాట్లాడుతూ ....దేశ అభివృద్ధికి జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, ఆధునిక భారత నిర్మాణానికి నెహ్రూ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరిపురం రవీందర్, కోటగిరి ఆనంద్ ఎర్ర భూమయ్య, ఆకుతోట భరత్, బోదసు నరసింహరెడ్డి, మాట్ల శ్రీనివాస్, బండారి నవీన్, పాలెపు లక్ష్మణ్, ఆకుతోట శేఖర్



తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అవగాహన లేకుండా హరీష్ రావు మాట్లాడొద్దు

- **తక్షణమే హరీష్ రావు తన వాక్యాల్ని వెనక్కి తీసుకోవాలి**
- **లేదంటే హరీష్ రావు ఇంటిని ముట్టడిస్తాం**
- **కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉప్పు గడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్**



**మహేశ్వరం మే 27 ,(నగరనిజం) :** ఫ్యూచర్ సిటీపై మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడిన తన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్ సూచించారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మను పార్టీ నాయకులతో కలిసి దాహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీపై హరీష్ రావుకు అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. నగరానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ఫ్యూచర్ సిటీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్ తరాలకు ఒక మంచి వాతావరణాన్ని కల్పిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక విమర్శిస్తున్నారన్నారు. మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం అసెంబ్లీ ఇన్చార్జి కేఎల్ఆర్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఫ్యూచర్ సిటీని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని దానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించి భవిష్యత్తులో మందు తరాలకు గొప్ప బహుమతిగా ఫ్యూచర్ సిటీని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా వన్నెవాడ రవీందర్ రెడ్డి

- **బీజేపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా**
- **సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు**
- **బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నెవాడ రవీందర్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, మే 27 ( నగరనిజం ) :** యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ వన్నెవాడ రవీందర్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రవీందర్ రెడ్డి నియామకంపై బీజేపీ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేసే నిబద్ధత, ప్రజల్లో మంచి గుర్తింపు ఉండటంతోనే పార్టీ అధిష్ఠానం ఆయనకు



ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీ బలోపేతం, ప్రజాసేవ బీజేపీ సిద్ధాంతాల పరిరక్షణకు పాటుపడతానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తానన్నారు. తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై పెట్టిన నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో నిస్వార్థంగా సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను బీజేపీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. యాచారం ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తూ బీజేపీ పార్టీకి మరింత చేకూర్చే దిశగా అడుగులు వేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి, అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తమ నాయకత్వంలో బీజేవైఎం మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి, పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి

**హైదరాబాద్, 27 మే (నగర నిజం) :** రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలి స్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని అసోసియేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రతినిధులు రవాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతి పత్రం అందజేశారు. నివాసంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల జర్నలిస్టులకు మాత్రమే ఉచిత బస్ పాస్ సౌకర్యం అమలులో ఉందని, ఇదే విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్టులకు విస్తరించాలని కోరారు.ఇతర జిల్లాలకు వెళ్లే జర్నలిస్టులకు ప్రస్తుతం అమలులో ఉన్న మూడో వంతు రాయితీ విధానాన్ని రద్దు చేసి, పూర్తి ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే జంట నగరాల్లో పని నిర్వహించే జర్నలిస్టులకు మెట్రో రైలు ఉచిత పాసులు కూడా జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ సీనియర్ జర్నలిస్టు మహ్మద్ ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

## రోడ్డుపై కంకరతో వాహనదారులకు, ప్రజలకు తప్పని తిప్పలు

- త్వరగా రోడ్డు వేయాలని కోరుతున్న ప్రజలు







**నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 27:::** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి నుంచి మైల్వార్, ఎక్మయి తదితర గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డుపై కంకర ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మోటార్ బైక్ వాహనాలు, ఇతర భారీ వాహనాలు వచ్చినప్పుడు సైడ్ తీసుకునేందుకు ఇబ్బందికరంగా మారాయని ప్రజలు పేర్కొంటున్నారు.రోడ్డుపై భారీ వాహనాలు వచ్చినప్పుడు దుమ్ము, ధూలితో అనేక అవస్థలు, రోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు.అదేవిదంగా జలాల్పూర్ గ్రామ సమీపంలో ఉన్నటువంటి డబుల్ రోడ్డు, ఒకవైపు వేసి, మరోవైపు వేయక పోవడంతోప్రజలు ఇబ్బందుల పాల వుతున్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి త్వరగా రోడ్డు వేయాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మునగపాటి నవీన్



**మహేశ్వరం మే 27 ,(నగరనిజం)** :మహేశ్వరం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మునగపాటి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఈ సమావేశానికి హాజరై మునగపాటి నవీన్ ఎన్నికను స్వాగతిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్‌ల ఫోరం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల మధ్య సమన్వయం పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.నూతనంగా ఎన్నికైన మునగపాటి నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన అన్ని గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.

## అభివృద్ధి పనులపై సభ్యులతో ఎమ్మెల్యే సమీక్ష



**రాయికల్ మే 27 (నగర నిజం)** రాయికల్ పట్టణ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పాటైన అనంతరం నిర్వహించిన తొలి సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి గురించి సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పట్టణ పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసి ఎన్నికల్లో సత్తా చాటుతాం

- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి అడుగంటిపోయిందని కార్తీక్ రెడ్డి ఆగ్రహం
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన కార్తీక్ రెడ్డి
- ప్రజలు తాగేందుకు మంచినీళ్లు లేక అవస్థలు పడుతున్నారన్న కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, మే 27 (నగరనిజం ప్రతినిధి) :**రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విశ్వాసం ప్రకటించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్న కార్తీక్ రెడ్డి.... నియోజకవర్గంలో అభివృద్ధి అడుగంటిపోయిందని ఆరోపించారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన కార్తీక్ రెడ్డి.... త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో సత్తా చాటి అత్యధిక కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడిచిన రెండేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన వాపోయారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే జరిగిన అభివృద్ధి తప్ప ఆ తర్వాత ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా పలు ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారని, ఈ నేపథ్యంలోనే ప్రజల తాగునీటి కష్టాలపై తాను పాదయాత్ర చేపట్టడం జరిగిందని కార్తీక్ రెడ్డి వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండేలా పార్టీ యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచామని కార్తీక్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రజలంతా మరోసారి కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని కార్తీక్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, డీసీఎంఎస్ డైరెక్టర్ బూరుకుంట సతీష్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మంచర్ల మమత శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ 118 డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి, కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్, పార్టీ మహిళా అధ్యక్షురాలు మడుపతి పరమేశ్వరి నరేందర్, ప్రధాన కార్యదర్శి చిన్న గండు రాజేందర్, పార్టీ శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ల కన్వీనర్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ, పార్టీ సీనియర్ నేతలు బైరమోని మల్లేష్ ముదిరాజ్, చిలకమర్రి పరంధాములు, వెంకట్ రెడ్డి, హనుమంతు ముదిరాజ్, రాచమల్ల రమేష్, రమేష్ రాథోడ్, మురళి గౌడ్, రాహుల్ అప్ప, నందిగామ రాజశేఖర్ గౌడ్, గుంటి చరణ్ తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే శంషాబాద్ రాళ్లగూడ రోడ్డు నిర్మాణం

- కొనమొల్ల శ్రీనివాస్
- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామన్న గులాబీ నేత కొనమొల్ల
- ఎవరి బెదిరింపులకు భయపడేది లేదన్న కొనమొల్ల శ్రీనివాస్





**రాజేంద్రనగర్, మే 27 (నగరనిజం ప్రతినిధి):** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డు నిర్మాణం పనులు వేగవంత మయ్యాయని బీఆర్ఎస్ పార్టీ కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందన్న ఆయన... ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ మీదుగా హెచ్.ఆర్.డీసీ.ఎల్ సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండడంతో మే 15వ తేదీన బీఆర్ఎస్ కొత్వాల్ గూడ 119 అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు రాళ్లగూడ రోడ్డు వద్ద బైఠాయించి రాస్తారోకో చేపట్టిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా శంషాబాద్ – షాబాద్ రోడ్డు నిర్మాణం పనులు నత్త నడకన సాగుతుండడంతో ప్రజల ఇబ్బందులను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు గులాబీ పార్టీ నేతలు. ఈ నేపథ్యంలో మూడు రోజుల్లోగా రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టకపోతే తానే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతానని సబితా ఇంద్రారెడ్డి అధికార యంత్రాంగాన్ని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ప్రస్తుతం శంషాబాద్ - రాళ్లగూడ రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయి. పనుల్లో వేగం పెంచిన హెచ్ఆర్డీసీఎల్ సంస్థ అధికారులు.... బీటీ రోడ్డు నిర్మాణం పనులు మొదలుపెట్టారు. అయితే మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ వల్లనే అధికారులు రోడ్డు నిర్మాణం పనులను వేగవంతం చేశారని బీఆర్ఎస్ కొత్వాల్ గూడ 119 డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు మొదలుపెట్టినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు రోడ్డు నిర్మాణం పనులను సత్వరమే పూర్తిచేసేలా కృషి చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కొనమొల్ల శ్రీనివాస్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు పార్టీ నేతలతో కలిసి శంషాబాద్ - రాల్లగూడ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. అయితే ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామన్న కొనమొల్ల శ్రీనివాస్.... అధికార పార్టీ నేతలు చేసే బెదిరింపులకు భయపడేది లేదని తెలిసి చెప్పారు. మరోవైపు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే కార్తీక్ రెడ్డి భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ 118 డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి,119 డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నగండు రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాచమల్ల జయసింహ, పార్టీ సీనియర్ నేతలు బైరమోనీ దీపా మల్లేష్ ముదిరాజ్, కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి, మురళి గౌడ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సాగర్, రాచమల్ల రమేష్, గుంటి చరణ్, వీరవల్లి అనుమంతు ముదిరాజ్, చంద్రశేఖర్ తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సింగరేణిని పూర్తిగా నాశనం చేసింది

- రాజకీయ భిక్ష పెట్టిన సింగరేణిని తగలబెడతారా?
- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్



**హైద్రాబాద్ మే 27 :** తెలంగాణలో సింగరేణిని కన్నతల్లిగా, భూతల్లిగా పూజిస్తాం. బొగ్గుగనిలోకి వెళ్లేముందు కార్మికులు నమస్కరించి అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్తారు. దక్షిణ భారతానికే జీవనాడి అయిన కోల్ బెల్ట్ ప్రాంతాన్ని, సింగరేణి హెడ్‌క్వార్టర్స్‌ను, ఆఫీసులను తగలబెట్టాలని బీఆర్ ఎస్ నాయకుడు బాల్కన్ సమన్ పేర్కొనడాన్ని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తీవ్రంగా తప్పుబట్టారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్యన మాస్టడుతూ సింగరేణి హెడ్‌క్వార్టర్స్‌ను, ఆఫీసులను తగలబెట్టాలని పిలుపునివ్వడానికి బాల్క సుమన్‌కు సిగ్గుండాలి. హైదరాబాద్ నుంచి వచ్చిన బాల్క సుమన్‌ను కోల్ బెల్ట్ కార్మికులు అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపించారు, అసెంబ్లీలో కూర్చోబెట్టారు. మీకు రాజకీయ భిక్ష పెట్టిన సింగరేణిని, మిమ్మల్ని నమ్మి ఓట్లేసిన కార్మికవర్గాన్ని తగలబెడతారా? ఏ రాజకీయ పార్టీ నాయకుడైనా ఇంతలా బరితెగించి మాట్లాడుతాడా? నమ్మి నానబెడితే పుచ్చిబుర్రలైనట్లుగా..... ఆనాడు టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకొస్తే.. పది కొత్త బొగ్గు గనులు తెరిచి 30 వేల మందికి కొత్త ఉద్యోగాలిస్తమని, 'మన పోరగాళ్లకు నౌకర్లిస్తాం' అని నాడు కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ సింగరేణిని పూర్తిగా నాశనం చేసిందని దుయ్యబట్టారు.టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేనాటికి 76 వేల మంది కార్మికులుంటే.. దిగిపోయే సమయానికి ఆ సంఖ్యను 32 వేలకే పరిమితం చేశారు. 40 వేల మంది కార్మికులకు తీరని అన్యాయం చేశారు. శ్రీరాంపూర్‌లో 11 బొగ్గు గనులకు కేవలం శిలాఫలకాలు వేశారు తప్ప ఒక్క కొత్త గని కూడా తెరవలేదు. పైగా 17 ఓపెన్ కాస్ట్‌లు తెచ్చి కార్మికుల సంఖ్యను తగ్గించి ఊడబీకారన్నారు.రాత్రి పగలనక కష్టపడి కార్మికులు సంస్థను లాభాల బాట పట్టిస్తే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టి ముంచింది. ఆ డబ్బు ఇప్పటికీ వాపస్ ఇవ్వలేదు. దాంతో నేడు కార్మికులకు ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా జీతాలిచ్చే దారుణ పరిస్థితి దాపురిం చింది. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి బొందలగడ్డగా మారిందని విమర్శించారు.బాల్క సుమన్.. నాడు సెంటిమెంట్ అన్నడు.. నేడు మిలిటెంట్ అంటూ మాట్లాడుతున్నడు.. ఈ వ్యవహారమంతా వసూళ్ల కోసమేనా? ఆనాడు ఉద్యమ పార్టీగా మొదలై, అధికారంలోకి వచ్చాక దోచుకుని, ఇప్పుడు అధికారం కోల్పోయేసరికి బీఆర్ఎస్ నేతల్లో అసహనం పెరిగిపోయింది. నాడు తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకున్నారు.. ఇప్పుడు మిలిటెంట్ అంటూ హింసను ప్రేరేపిస్తున్నారు.కార్మికులు మిమ్మల్ని ఓడగొట్టారు కాబట్టి, ఇప్పుడు డబ్బులు రాబట్టడానికి సింగరేణి ఆఫీసులను కాలబెట్టి, బ్లాక్‌మెయిల్ చేసి వసూళ్లు చేయాలని చూస్తున్నారా? బీఆర్ఎస్ పార్టీ అకౌంట్లో రూ. 900 కోట్లు ఉన్నాయని మీరే ప్రకటించారుగా.. ఆ డబ్బులు ఖర్చు చేసుకోండి. అంతే కానీ సింగరేణిని, బీజేపీ నేతలను బద్నాం చేయడం సబబు కాదు.బాల్క సుమన్.. మీ అధినాయకుడు కేసీఆర్ మాట్లాడిస్తేనే మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా? తెలంగాణ ప్రజలు ఏనాడూ హింసను భరించరు, గౌరవించరు. ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకుని బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించండి.. హింసాత్మక వైఖరితో వెళ్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంస్థ పట్ల, సింగరేణి కార్మికుల పట్ల గత బీఆర్ఎస్ తరహాలోనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వసూళ్ల కార్యక్రమాల వల్లే సింగరేణి సంస్థ ఆర్థికంగా కుప్పకూలుతోందన్నారు.

# మహిళల భద్రతపై పోష్ చట్టంపై అవగాహన కార్యక్రమం







- **రంగారెడ్డి జిల్లా మహిళా శిశు వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**రంగారెడ్డి, మే 27 (నగర నిజం):** రంగారెడ్డి జిల్లా మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న పోష్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ డా. కెరుణ్య పాల్గొని మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు వస్తున్న ఈ సమయంలో వారి రక్షణ కోసం షోష్ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. మహిళలు ధైర్యంగా తమ సమస్యలను తెలియజేయాలని, కార్యాలయాల్లో వేధింపులు ఎదురైతే ఇంటర్నల్ కమిటీని ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవి, అగ్రికల్చర్ శాఖ అధికారులు, డీఎస్‌డబ్ల్యూఓ అధికారులు, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పోష్ చట్టంపై అవగాహన కల్పించేందుకు వచ్చిన స్పీకర్లు మహిళలకు చట్టపరమైన రక్షణ, ఫిర్యాదు విధానం, ఉద్యోగ స్థల భద్రత వంటి అంశాలను వివరించారు. అలాగే జిల్లా స్థాయి కార్యాలయాల్లో ఇంటర్నల్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని అధికారులు సూచించారు. మహిళల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి కార్యాలయంలో పోష్ కమిటీ ఏర్పాటు చేయడం అవసరమని స్పష్టం చేశారు.




# క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందిస్తాయి







- **బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**
- **విజేతలకు బహుమతులు ప్రదానం**

**ఎల్బీనగర్, మే 27 :** క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని బాడ్మింటన్ అసోసి యెషన్ ఆఫ్ తెలంగాణ ఉపాధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాడ్మింటన్ చాంపియన్ షిప్-2026 పోటీలు శనివారం నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాడ్మింటన్ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక ధృఢత్వం, ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలు పెంపోందిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను అన్నివిధాల ప్రోత్సహి స్తుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకువెళ్లేందుకు బాడ్మింటన్ అసో సియేషన్ కృషి చేస్తుందన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి శ్రీధర్ బాబు అలాగే ప్రధాన కార్యదర్శి పుల్లెలగోపీచంద్ అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వారికి అండగా ఉంటానని ఆయన అన్నారు.

2వ మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ బ్యాట్మెంటేషన్ ఛాంపియన్షిప్ 2026 విజేతలు

### జీడి అండర్-19
1. అనుసంజనా మురళి ం గాడే స్తుతి గ్రేస్
2. ఐశ్వర్య జంధ్యాల ం శరణ్య శ్రీ ముదుండి
3. అవుల సహస్ర అవుల ం ఎం లహరి రెడ్డి
4. బికనూరి దీక్ష శ్రి ం కె కావ్య శ్రీ కాయం

### బీడీ అండర్ 19
1. ఈశ్వర్ ప్రణమ్ గుడేపు ం సుందర సంతోష్ బ్రిహాసెల్ మొపారా
2. జతిన్ సాయి రెడ్డి ం తనుష్ గడంసెట్టి
3. ఆదిత్య ం రెడ్డిశెట్టి వృష్వాక్ శంకు
4. దనేష్ అనభం ం వర్షిత్నక్కల

### ఎక్స్డి అండర్ 19
1. చరణ్ వుడుగుల ం తనిష్క గంజి
2. శ్రీ హర్ష ం హనిష్క రాయల్ ఇంటి
3. ఆదర్శ్ అజిత్ ం వంగల శ్లోక నా
4. శణ్ముఖ్ జయంత్ కన్నెపల్లి ం సహిత్య పి

### జి ఎస్ అండర్ 19
1. అన్య పొద్దటూర్
2. హర్షిత పృధ్వి
3. శరణ్య శ్రీ ముదుండి
4. కునాలిక గంగరపు

### బిఎస్ అండర్ 19
1. థమన్ కెంబురు
2. కృష్ణ సెఠియా
3. శశాంక్ పశం
4. శ్రీ హర్ష మార్క

### జీడి అండర్ 17
1. ఐశాని ం దీక్ష శ్రి బికనూరి
2. కునాలిక గంగరపు ం స్మృతి రెడ్డి హన్మంత్
3. అనన్య రాజీవ్ ం రమా గణేష్ గణేష్
4. అద్వైత గోదావర్తి ం శ్రీ మేధ

### బిడీ అండర్ 17
1. తలారి కార్తికేయ మహర్షి ం విజయ్ బ్రహ్మిత్ గోక్
2. సిద్ధాబత్తిని అఖిలేశ్వర్ ం వివేక్ కమ్మరి
3. నెయ్యాల కుశాంత్ ం పశం శశాంక్
4. దీక్షిత్ రెడ్డి ం హిమాన్ను కూతాతి

### ఎక్స్ డి అండర్ 17
1. వుడుగుల చరణ్ ం తనిష్క గంజి
2. ఎండ్ల అనురాగ్ ం శ్రీ మేధ తేగల
3. జై బసాని బసాని ం రంధి తన్నమైత్రి
4. సూర్య ప్రకాష్ ం నేత్రా రెడ్డి సింగిరెడ్డి

### జి ఎస్ అండర్ 17
1. హర్షిత పృధ్వి
2. తనిష్క గంజి
3. కునాలిక గంగరపు
4. స్మృతి రెడ్డి హన్మంత్

### బిఎస్ అండర్ 17
1. కృష్ణ సెఠియా
2. చరణ్ వుడుగుల
3. శశాంక్ పశం
4. థమన్ కెంబురు

### జీడి అండర్ 15
1. గీతిక పులగుర ం హన్సిక
2. డి. రామిరుద్రమ దేవి ం సీతు సాయి కెఎన్
3. గుంద్రాటి కృతి రమణ్ ం జెస్సికా మేరీ
4. దేవపూజల సాయి నందిత ం హెచ్. శ్రీనికా రెడ్డి

### బిడి అండర్ 15
1. చెల్లారి తివిక్ రెడ్డి చెల్ల ం కవిన్ సింగ్ రావత్
2. ఎండ్ల అనురాగ్ ం కృష్ణ ప్రతీక్ కామిశెట్టి
3. రోహన్ జువ్వి ం తిప్పర్తి మనహర్ష్
4. జై బసాని బసాని ం జెన్నపల్లి ఇషాంత్

### ఎక్స్ డి అండర్ 15
5. కృష్ణ ప్రతీక్ ం అద్వైత గోదావర్తి
6. జెన్నపల్లి ఇషాంత్ రెడ్డి ం ఆరోభి అద్వంత్
7. సాయి కౌశిక్ రాజ్ గోలమ్ ం నికోలెట్
8. 8. సిద్ధార్థ్ పెరూరి ం మేఘనా బుర్రముక్కు

మిగతా వారందరికీ బహుమతులు అందజేశారు.

తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అడ్వైజరీ లక్ష్మణ్ అలాగే ఈవెంట్స్ కన్వీనర్ బాబు మాట్లాడుతూ క్రీడాకారులను అన్ని విధాలా అండగా ఉంటాం అని క్రీడల్లో రాణించి సమాజానికి మంచి పేరు తీసుకురావాలి అని వారి అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాట్మెంటన్ వైస్ ప్రెసిడెంట్ నరేందర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. వికాస్ హర్ష, జాయింట్ సెక్రటరీ నాగరాజు, రమేష్ బాబు, వేణు ,ఎస్.కే రేష్మా, సోహైల్ శితల్ తదితరులు పాల్గొన్నారు.






# లోక కళ్యాణార్థం ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం

- **విద్యా శంకర భారతి స్వామి, పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**





**కర్మన్ ఘాట్ మే 27 (నగర నిజం )**శ్రీ విద్యా శక్తి పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ నారాయణ చక్రవర్తి శర్మ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం కర్మన్‌ఘాట్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం నుండి విద్యా శంకర భారతి స్వామివారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పాల్గొన్నారు. భక్తుల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణ కార్యక్రమం అనంతరం విద్యా శంకర భారతి స్వామివారు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. లోక కళ్యాణం కోసం ఇంత అంగరంగ వైభవంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా భగవత్ శక్తి, సనాతన ధర్మం యొక్క గొప్పతనం ప్రజలకు తెలియజేయవచ్చని అన్నారు. ధర్మం మనిషి ఎలా జీవించాలి, సమాజం ఎలా ఉండాలి అనే విషయాలను తెలియజేసే గొప్ప సంప్రదాయమని స్వామివారు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు సుధాకర్ శర్మ, నిరంజన్ దేశాయి, రవీందర్‌రావు, శైలజ, శిరీష, శ్రీలేఖ, నాగరత్న, విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- **లైసెన్స్ ప్రక్రియలో అక్రమాలు వెలుగులోకి.. 12 మంది ఏజెంట్లు అదుపులో**



**ఎల్బీనగర్, మే 27 (నగర నిజం):** నాగోల్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ పరిధిలో ఉన్న ఆర్టీఏ కార్యాలయంలో బుధవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ రేంజ్-2 ఏసీబీ డీసీపీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియలో జరుగుతున్న పలు అక్రమాలు బయటపడ్డాయి. అభ్యర్థులు స్వయంగా హాజరై పరీక్షలు రాయాల్సి ఉన్నప్పటికీ, కొందరు ఏజెంట్లు వారి తరఫున అన్ని ప్రక్రియలు నిర్వహిస్తూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సోదాల సమయంలో కార్యాలయం లోపల అనుమతి లేకుండా సంచరిస్తున్న సుమారు 12 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. ఏజెంట్ల వద్ద నుంచి పెద్ద సంఖ్యలో డ్రైవింగ్ లైసెన్సులు, దరఖాస్తు పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. డ్రైవింగ్ టెస్టులకు అభ్యర్థులు తమ సొంత వాహనాలు తీసుకురావాల్సి ఉండగా, ఏజెంట్లు ఏర్పాటు చేసిన వాహనాలను వినియోగిస్తున్నట్లు కూడా ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ గంగసాని శ్రీధర్ తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై జగన్ ఫోకస్


- **స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు**

**అమరావతి, నగర నిజం:** ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నిక లపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలో నైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా.

# కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయాలు యువతకు ఆదర్శం

**వర్ధంతి సందర్భంగా మహనీయుని గృహంలో ఘన నివాళులు**





**ఎల్బీనగర్, మే 27 (నగర నిజం):** సంఘ సంస్కర్త, తెలుగు జాతి గర్వకారణం, గద్య తిక్కన బిరుదాంకితులు కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి సందర్భంగా పలువురు విద్యావేత్తలు ఆయన గృహాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, వీరేశలింగం పంతులు తెలుగు సమాజంలో స్త్రీ విద్యాభివృద్ధి, వితంతు వివాహాల ప్రోత్సాహం, బాల్య వివాహాల నిర్మూలన కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన స్థాపించిన హితకారిణీ సమాజం, వివేకవర్ధిని పత్రిక ద్వారా సమాజంలో చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. తెలుగు సాహిత్యానికి చేసిన సేవలతో పాటు నవ్యాంధ్రకు ఆధునిక భావాలను పరిచయం చేసిన యుగపురుషుడిగా పంతులు నిలిచారని అభివర్ణించారు. పంతులు ఆశయాలను నేటి యువతకు తెలియజేయడం మనందరి బాధ్యత అని, ఆయన చూపిన సంస్కరణ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంఘం సభ్యులు, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ రవికుమార్ చేగొని, డాక్టర్ పి. విజయ్ కుమార్, డాక్టర్ యాకూబ్ మాతంగి, డాక్టర్ పి. నాగరాజు, డాక్టర్ సిహెచ్. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో బండి భగీరథ్‌కు వైద్య పరీక్షలు.. మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీ

**మేడ్చల్ మే 27 (నగరనిజం)**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్న పోక్సో కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌కు మేడ్చల్-మల్కాజిగిరి పోక్సో కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీ మంజూరు చేసింది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు దర్యాప్తును కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం పర్యవేక్షిస్తోంది. కేసుకు సంబంధించిన మరిన్ని కీలక ఆధారాలు, వివరాలు సేకరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ పోలీసులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు కస్టడీకి అనుమతి ఇచ్చింది. బుధవారం నిందితుడిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని కట్టుదిట్టమైన భద్రత నడుమ మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. మూడు రోజుల పోలీస్ కస్టడీ సమయంలో కేసు నిరూపణకు అవసరమైన కీలక సాక్ష్యాలు, సాంకేతిక ఆధారాలు సేకరించేందుకు పోలీసులు ముమ్మరంగా విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

## 42 మంది పెళ్లికొడుకులు రెడీ... ఒక్క పెళ్లికూతురు లేదు... కొత్త స్కాం!

- మధ్యప్రదేశ్‌లో సామూహిక వివాహం పేరుతో భారీ మోసం
- పెళ్లి మండపానికి చేరుకున్న 42 మంది వరులకు షాక్
- రిజిస్ట్రేషన్ ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేసిన ముఠా
- మోడల్స్ ఫోటోలు చూపించి యువకులను నమ్మించిన కేటుగాళ్లు
- ప్రధాన నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, దర్యాప్తు ప్రారంభం

**అమరావతి,నగర నిజం:** మధ్యప్రదేశ్‌లోని దేవాస్‌లో ఒక సామూహిక వివాహం పేరుతో భారీ మోసం వెలుగుచూసింది. ఓ ఇంటి వాళ్లమవుతామన్న ఆశతో ఆదివారం నాడు పెళ్లి మండపానికి చేరుకున్న 42 మంది వరులు, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర పరాభవం ఎదురైంది. అక్కడ వధువులు గానీ, వివాహ వేడుకకు సంబంధించిన ఏర్పాట్లు గానీ లేకపోవడంతో వారంతా షాక్‌కు గురయ్యారు. తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమన్నారు. వివరాల్లోకి వెళితే.. విదిశ జిల్లాకు చెందిన ముఖేశ్, అతని భార్య సునీతా దాస్ బైరాగి నేతృత్వంలోని మధ్యవర్తుల ముఠా ఈ మోసానికి పాల్పడింది. ఇండోర్‌లోని మాతృ ఛాయా ఆశ్రమం నుంచి అనాథ యువతులతో పెళ్లిళ్లు జరిపిస్తామని నమ్మబలికారు. ఒక్కో వరుడి నుంచి రూ. 15,000 నుంచి రూ. 25,000 వరకు 'రిజిస్ట్రేషన్ ఫీజు' పేరుతో వసూలు చేశారు. యువకులను నమ్మించడానికి ఇంటర్‌నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసిన మోడల్స్ ఫోటోలను చూపించారు. పెళ్లి బట్టలు, ఇతర ఖర్చులన్నీ తామే చూసుకుంటామని, వరులు సాధారణ దుస్తుల్లో వస్తే చాలని చెప్పడంతో చాలామంది వారి మాటలు నమ్మారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి కొందరు కార్లు అద్దెకు తీసుకుని, బంధువులతో సహా దేవాస్‌లోని పెళ్లి వేదికకు చేరుకున్నారు. అయితే, తీరా అక్కడికి వచ్చాక నిర్వాహకులు ఎవరూ కనిపించలేదు. వారి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా బాధితుల ఆవేదనతో నిండిపోయింది. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు.

# నిర్లక్ష్యం విడి వెంటనే కల్లాలలోని వడ్లను మరియు మొక్కజొన్నను కొనుగోలు చేయాలి





- తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి,
- అకాల వర్షం కారణంగా నష్టపోయిన అన్నదాతని ఆదుకోవాలి,
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దారమోనీ గణేష్

**కల్వకుర్తి నగర నిజం: మే 27** కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మండలం ఎలికట్ట గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షం కారణంగా గ్రామంలో రైతులు పెద్ద ఎత్తున ఎండిన ఒడ్లు కాలువలై కొట్టుకుపోవడంతో రైతు బాధను ఓదార్చడం కోసం వెళ్ళిన కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు. ఎల్లికట్ట గ్రామంలో రైతులు ఎండిన వడ్లు వర్షం కారణంగా నీటిని మునగటంతో గగ్గోలు పెడుతున్నారు. ఐన కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యాన్ని సమయానికి కొనకపోవడం వడ్లను నింపుకోవడానికి కనీసం గన్ని బ్యాగులు (సంచులను) కూడా సమయానికి సరఫరా చేయకపోవడం చేత కల్లాలలో ఎండిన వడ్ల వర్షానికి కొట్టుకుపోవడం జరిగింది. ఈ ఒక్క గ్రామంలోనే సుమారు నాలుగు ఐదు టన్నుల ఒడ్లు వర్షం దాటికి తడిసి కాలువల వెంట కొట్టుకుపోవడం జరిగింది. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల దగ్గర కల్లాలలో వడ్లు కొనే పరిస్థితి లేకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో రైతుల వద్దకే వచ్చి ఎప్పటికప్పుడు వడ్లను కొనుగోలు చేసి అదే రోజు రైతుల అకౌంట్లో వరి ధాన్యం డబ్బులు వేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిది. ప్రతి సంవత్సరం పంటలు వేసుకునే ముందు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో వేసి రైతు పెట్టుబడి సహాయం అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిధి. రైతు వ్యవసాయనికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిధి కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజు రైతులు రోడ్ల పై కొచ్చి తన రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి గగ్గోలు పెడుతున్న కనీసం రైతు గోడును వినే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి కనీసం లేకపోవడం బాధను కలిగిస్తుందని ధారమోని గణేష్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ యకల భీమయ్య, ఉపసర్పంచ్ కేశవులు ,గ్రామ అధ్యక్షుడు కంఠం రవి, యాకూబ్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్తామామలు మౌనంగా ఉన్నారని వేధింపుల కేసు కుదరదు

- సుప్రీంకోర్టు
- నైతికంగా తప్పైనా దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణించలేం
- భర్త కుటుంబంపై సాధారణ ఆరోపణలను తోసిపుచ్చిన కోర్టు
- మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వరకట్న వేధింపుల కేసు కొట్టివేత
- వివాహ వివాదాలపై కోర్టులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచన
- నేరంలో ప్రత్యక్ష భాగస్వామ్యం ఉంటేనే చట్టపరమైన చర్యలు

**అమరావతి, నగర నిజం:**భార్యాభర్తల మధ్య జరిగే గొడవల్లో అత్తమామలు మౌనంగా ఉన్నంత మాత్రాన వారిపై వరకట్న వేధింపుల కేసులు పెట్టలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నైతికం గా ఆ ప్రవర్తన తప్పు కావచ్చు



కానీ, దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణించలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. భర్త కుటుంబ సభ్యులందరినీ గుడ్డిగా కేసుల్లోకి లాగడం సరికాదని పేర్కొంది.

### నిర్దిష్ట ఆధారాలు ఉంటేనే

జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. భర్తకు మద్దతు ఇచ్చారనో, గొడవల్లో జోక్యం చేసుకోలేదనో లేదా సర్దుకుపోవాలని సలహా ఇచ్చారనో చెప్పి కుటుంబ సభ్యులపై క్రిమినల్ చట్టాలను ప్రయోగించలేమని కోర్టు స్పష్టం చేసింది. నేరంలో వారి ప్రత్యక్ష భాగస్వామ్యం లేదా నిర్దిష్టమైన పాత్ర ఉంటే తప్ప కేవలం సాధారణ ఆరోపణలతో అత్తమామలను దోషులుగా నిలబెట్టలేమని ధర్మాసనం వివరించింది.

### మధ్యప్రదేశ్ కేసు కొట్టివేత

మధ్యప్రదేశ్‌లోని గుణా ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన భర్త, అత్తమామలపై పెట్టిన వరకట్న వేధింపుల కేసును సుప్రీంకోర్టు ఈ సందర్భంగా కొట్టివేసింది. సదరు మహిళ తన అత్తమామలపై ఎలాంటి నిర్దిష్టమైన ఆరోప ణలు చేయలేదని కోర్టు గుర్తించింది. విఫలమైన వివాహ బంధంలో మహిళ పడే వేదనను తక్కువ చేసి చూడలేమని చెబుతూనే ఇలాంటి వైవాహిక వివాదాల కేసులను విచారించేటప్పుడు కింది కోర్టులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించా లని సూచించింది.

### భావోద్వేగాలతో ఇరికించొద్దు

వైవాహిక వివాదాల్లో తీవ్రమైన భావోద్వేగాలు, వ్యక్తిగత కక్షలు దాగి ఉంటాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సమయాల్లో కేవలం భర్తపైనే కాకుండా, గొడవ లతో ఎలాంటి సంబంధం లేని అతని కుటుంబ సభ్యులం దరినీ కేసుల్లో ఇరికించే ధోరణి ఎక్కువగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. నిందితులుగా చేర్చిన వారు నిజంగానే క్రూరత్వానికి పాల్పడ్డారా? లేదా? అదనపు కట్నం కోసం వేధించారా అనేదానికి పక్కా ఆధారాలు ఉండటం చట్టప్రకారం ముఖ్యమని కోర్టు స్పష్టం చేసింది.

# 8వ పే కమిషన్: వేతన సవరణలో సరికొత్త ఫార్ములా..

- ఉద్యోగుల జీతాలు 400 శాతం పెంచే ప్రతిపాదన
- 8వ పే కమిషన్ ముందు రైల్వే ఉద్యోగ సంఘం సంచలన ప్రతిపాదన
- వివిధ పే లెవెల్స్‌కు వేర్వేరు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లు అమలు చేయాలని డిమాండ్
- కొందరికి 400 శాతానికి పైగా జీతాలు పెరిగే అవకాశం
- ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, ద్రవ్యోల్బణంపై దీని ప్రభావంపై విస్తృత చర్చ
- జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కమిషన్ సంప్రదింపులు

**అమరావతి, నగర నిజం:**కంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ కోసం ఏర్పాటు చేసిన 8వ పే కమిషన్ కార్యకలాపాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కేవలం జీతాలు, పెన్షన్ల పెంపునకు పరిమితం కాకుండా, ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం ఎంతవరకు నెరవేర్చగలదనే ఆర్థిక చర్చకు ఇది దారితీసింది. ముఖ్యంగా, సీనియర్ ఉద్యోగుల జీతాలను ఏకంగా 400 శాతానికి పైగా పెంచే ఒక ప్రతిపాదన




అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

### రైల్వే సంఘం సంచలన ప్రతిపాదన

8వ పే కమిషన్‌తో జరుగుతున్న సంప్రదింపుల ప్రక్రియలో, ఇండియన్ రైల్వే టెక్నికల్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ఈ సంచలన ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. గత పే కమిషన్‌ల మాదిరిగా అందరికీ ఒకే ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కాకుండా, ఉద్యోగుల పే లెవెల్స్ ఆధారంగా ఐదు వేర్వేరు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లను అమలు చేయాలని కోరింది. ఇది గత సంప్రదాయాలకు పూర్తి భిన్నమైనది.

### ఐఆర్‌టీఎస్ఏ ప్రతిపాదన ప్రకారం:

లెవెల్ 1 నుంచి 5 వరకు: 2.92 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్
లెవెల్ 6 నుంచి 8 వరకు: 3.50 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్
లెవెల్ 9 నుంచి 12 వరకు: 3.80 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్
లెవెల్ 13 నుంచి 16 వరకు: 4.09 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్
లెవెల్ 17 నుంచి 18 వరకు: 4.38 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్

ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదిస్తే, జీతాల్లో భారీ పెరుగుదల ఉంటుంది. ఉదాహరణకు లెవెల్ 17-18లో రూ. 2.5 లక్షల బేసిక్ పే ఉన్న ఉద్యోగి జీతం, 4.38 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌తో దాదాపు రూ. 10.95 లక్షలకు చేరుతుంది. అలాగే, మధ్యస్థాయి ఉద్యోగి రూ. 45,000 బేసిక్ పే, 3.50 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌తో రూ. 1.57 లక్షలకు పెరుగుతుంది. ప్రస్తుత వేతన విధానంలో జూనియర్, సీనియర్ ఉద్యోగుల మధ్య జీతాల వ్యత్యాసం తగ్గిపోయిందని, ముఖ్యంగా భద్రతాపరమైన విధుల్లో ఉన్న సాంకేతిక సిబ్బందికి అన్యాయం జరుగుతోందని ఐఆర్‌టీఎస్ఏ వాదిస్తోంది.

### ఏమిటీ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్?

పే కమిషన్ సిఫార్సులలో అత్యంత కీలకమైనది ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్. ఇది కేవలం జీతాలను సవరించడానికి ఉపయోగించే ఒక గుణకం (ఎబశ్రీఅజూశ్రీఅవతీ). ప్రస్తుత బేసిక్ పేను ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌తో గుణిస్తే కొత్త బేసిక్ పే వస్తుంది. 7వ పే కమిషన్‌లో ఈ ఫ్యాక్టర్‌ను 2.57గా నిర్ణయించారు. అయితే, ఈసారి ఉద్యోగ సంఘాలు చాలా ఎక్కువ డిమాండ్ చేస్తున్నాయి.

### ప్రభుత్వం ముందున్న ఆర్థిక సవాళ్లు

ఉద్యోగ సంఘాల డిమాండ్లు భారీగా ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం ప్రభుత్వానికి పెను సవాలుగా మారింది. అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కేవలం జీతాలనే కాకుండా పెన్షన్లు, ఇతర అలవెన్సులు, బకాయిలు, దీర్ఘకాలిక పదవీ విరమణ బాధ్యతలను కూడా పెంచుతుంది. కేంద్రం జీతాలు పెంచితే, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే బాటలో పయనిస్తాయి. ఇది దేశవ్యాప్తంగా ఆర్థిక భారాన్ని మరింత పెంచుతుంది.